పాలకుర్తి వాణి
మన పల్లె.. మన ముచ్చట్లు

WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



సంపుటి : 01 | సంచిక : 328 | వరంగల్ | శుక్రవారం, 09 అక్టోబర్ 2026 | పేజీలు : 02

# ఓటర్ల హక్కుల కోసమే పోరాటం

**జనగామ జిల్లా కేంద్రంలో డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో "భారత ప్రజాస్వామ్యానికి బ్లాక్ డే"**




**పాలకుర్తి వాణి, జనగామ :** ఏఐసీసీ పిలుపు "భారత ప్రజాస్వామ్యానికి బ్లాక్ డే"గా పాటిస్తూ, జనగామ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద గురువారం డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ధర్నా నిర్వహించారు. అనంతరం బీజేపీ ప్రభుత్వం, జ్యానేష్ కుమార్, మోడీ, అమిత్ షా దిష్టిబొమ్మలను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ, బీజేపీ "ఓట్ చోరీ"పై పోరాటం చేస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ వాద్రా , సీనియర్ నాయకులు, ఇండియా కూటమి ఎంపీలపై దౌర్జన్యంగా వ్యవహరించడం, లాఠీచార్జ్ చేయడాన్ని తీవ్రంగా నిరసిస్తున్నామని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని, ఓటర్ల హక్కులను కాపాడేందుకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైటీడీఏ మెంబర్ డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్ మాట్లాడుతూ, "జనగామ జిల్లాలోనే 63 వేలకుపైగా ఓట్లకు నోటీసులు జారీ చేశారంటే, ఆ ఓటర్లు జనగామ జిల్లాకు చెందిన వారు కాదా? వారందరికీ ఎందుకు నోటీసులు జారీ చేశారు?" అని ప్రశ్నించారు. ఓటర్ల జాబితాలో ఇలాంటి అంశాలపై అధికార యంత్రాంగం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. అర్హులైన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, నోటీసులు జారీ చేసిన కారణాలను స్పష్టంగా తెలియజేసి, మొత్తం ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్ కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వేమళ్ళ సత్యనారాయణ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రమల్ల సుధాకర్, డాక్టర్ రాజమౌళి, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు వేముల మల్లేష్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిరా, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు మాజిద్ అప్సర్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు జాయ మల్లేష్, మీడియా & కమ్యూనికేషన్ జిల్లా చైర్మన్ సీసాల ప్రదీప్, సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ రెడ్డి, ఆర్టీఏ మెంబర్ అభి గౌడ్, డీసీసీ జనరల్ సెక్రటరీ వేమల్ల పద్మ, బానోతు భాస్కర్, జిల్లెల్ల సిద్ధారెడ్డి, స్పోక్స్‌పర్సన్ నరేంద్ర పవర్, చింతకింది మల్లేష్, మేకల సమ్మయ్య, సామల పరమేశ్వర్, మైనార్టీ నాయకులు జాఫర్ షరీఫ్, ఇస్మాయిల్, అజారుద్దీన్, అలీమొద్దీన్, AMC డైరెక్టర్ భూక్యా శ్రీలత రెడ్డి, డీసీసీ సెక్రటరీ కోటా నాయక్, భూక్యా జయరాం, రాజబోయిన లక్ష్మీ నారాయణ, ఏదునూరి రవీందర్, గుగులోత్ కృష్ణ, దామెర నాగరాజు, మచ్చ ప్రవీణ్, సంజీవ రెడ్డి, అజాం, దామోదర్ రెడ్డి, రామచంద్రనాయక్, గంధమల్ల కమలాకర్, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లయ్య, అడ్వకేట్ ఉప్పలయ్య పాల్గొన్నారు.

# 14న హైదరాబాద్ లో కల్లుగీత కార్మికుల రాష్ట్ర సదస్సు

**కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎం. వీ.రమణ**




**పాలకుర్తి వాణి, జనగామ :** కల్లుగీత కార్మిక సంఘం ఏర్పడి 69 సంవత్సరాలు పురస్కరించుకొని హైదరాబాదులోని సుందరయ్య కళా నిలయంలో వార్షికోత్సవాలు, వృత్తిలో ఆధునీకరణ అంశంపై రాష్ట్ర సదస్సు అక్టోబర్ 14న నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాలను జయప్రదం చేయవలసిందిగా కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం.వి.రమణ గీత కార్మికులకు పిలుపునిచ్చారు.జనగాం జిల్లా కేంద్రంలో ప్రజాసంఘాల కార్యాలయంలో కల్లుగీత కార్మిక సంఘం జనగామ జిల్లా కమిటీ సమావేశం జిల్లా గౌరవ అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా అధ్యక్షులు బూడిద గోపి మాట్లాడుతూ చెట్ల పెంపకానికి సొసైటీకి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని, నందనం లోని నీరా తాటి ఈత ఉత్పత్తుల ప్రాజెక్టు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని గీత కార్మికుల సమస్యలు, వృత్తిలో ఆధునీకరణ గురించి చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించేందుకు రాష్ట్ర సదస్సు 14వ తేదీన సుందరయ్య కళానిలయంలో జరుగుతుందని దీనికి సొసైటీ అధ్యక్షులు, టి ఎఫ్ టి బాధ్యులు, గౌడ, గీత కార్మికులు, పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కనకటి రాజయ్య, పరిధిల భాస్కర్ ,మాచర్ల రఘురాములు, మండల అధ్యక్ష కార్యదర్శులు కుర్ర రాజు నామాల యాదగిరి, అశోక్, ఉడుగుల ప్రభాకర్, కమ్మగాని పరశురాములు ,తాళ్లపల్లి మదర్, బసవ గాని మహేందర్, సోషల్ మీడియా కన్వీనర్ మూల వైకుంఠం, రామ నరసయ్య, యాదగిరి పాల్గొన్నారు.



# సూపర్ మార్కెట్‌ను ప్రారంభించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలో భూక్య వీరు నూతనంగా ఏర్పాటుచేసిన సూపర్ మార్కెట్ ను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ,,(టిపిసిసి)ఉపాధ్యక్షురాలు అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు మంచి సేవలు అందించడానికి ముందుకు వచ్చిన షాపు యజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మార్కెట్ చైర్మన్ లావుడియా మంజుల భాస్కర్, ఆత్మ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగు శ్రీనివాస్,సర్పంచ్ మాచర్ల స్వరూప పుల్లయ్య, ఉప సర్పంచ్ కల్యాణ్ ,వార్డు మెంబర్లు విజయలక్ష్మి, పొన్నం మౌనిక, సునీత, నవిత, స్వప్న, నాగమణి, ప్రేమ్, రవి, గూడూరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు లొంక ఐలయ్య . మాజీ ఎంపిటిసి బెల్లి దేవేందర్, మాజీ సర్పంచ్లు ఉప సర్పంచ్ లు , గ్రామ కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**పలు బాధిత కుటుంబాలకు పరామర్శ**

పాలకుర్తి వాణి, కొడకండ్ల : కొడకండ్ల మండలం పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుల బాధిత కుటుంబాలను టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పరామర్శించి. లక్ష్మక్కపల్లి, పెద్ద బై తండా, గిర్ని తండా లో బాధిత కుటుంబాల ఇంటికి వెళ్లి ఝాన్సీ రాజేందర్ రెడ్డి పరామర్శించారు. వారి వెంట మండల అధ్యక్షులు వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, తదితరులు, ఉన్నారు.







# వాటా దక్కేంత వరకు పోరాడుదాం..

- **చట్టసభల్లో గౌడ్‌ల ప్రాతినిధ్యం పెరగాలి**
- **డాక్టర్ బండి సాయన్న గౌడ్**

**పాలకుర్తి వాణి, మహబూబాబాద్ :** సమాజంలో మనమెంతో మనకంత వాటా దక్కేంత వరకు ఐక్యంగా పోరాడాలని గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బండి సాయన్న గౌడ్ పిలుపునిచ్చారు. చట్టసభల్లో మనకు తగిన ప్రాతినిధ్యం లభించే వరకు ఉద్యమించడంతో పాటు, ప్రస్తుతం ఉన్న నాయకులను కాపాడుకుంటూ, భవిష్యత్తులో కొత్త నాయకులను తయారు చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. మహబూబాబాద్‌లో నిర్వహించిన గోపా జిల్లా కార్యవర్గ సమావేశంలో డాక్టర్ బండి సాయన్న గౌడ్, హైకోర్టు న్యాయవాది నలమాస కృష్ణ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా డాక్టర్ బండి సాయన్న గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉన్నత విద్యను అభ్యసించి, ఆర్థికంగా ఎదగాలని సూచించారు. విద్య, ఉద్యోగం, వృత్తి, ఆర్థిక రంగాల్లో గౌడ్ సమాజం మరింత అభివృద్ధి సాధించేందుకు గోపా అండగా నిలుస్తుందని తెలిపారు. అధికారులుగా, నిపుణులుగా ఎదుగుతున్న వారిని ఒక వేదికపైకి తీసుకువచ్చి సమాజాభివృద్ధికి వారి సేవలను వినియోగించుకోవడం గోపా ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

**మహబూబాబాద్ జిల్లా గోపా నూతన కార్యవర్గం**

సమావేశంలో మహబూబాబాద్ జిల్లా గోపా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా వడ్లకొండ సుభాష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా తాళ్లపల్లి రమేష్ గౌడ్, కోశాధికారిగా ముక్తేశ్వర గౌడ్ ఎన్నికయ్యారు. నూతనంగా జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శిగా, కోశాధికారిగా ఎన్నికైన కమిటీని వివిధ గౌడ సంఘాల నాయకులు, ప్రతినిధులు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన కార్యవర్గం జిల్లాలోని అధికారులు, వృత్తినిపుణుల సంక్షేమంతో పాటు గౌడ సంఘాల అభివృద్ధికి కృషి చేయాలని పలువురు ఆకాంక్షించారు. గోపాను మరింత బలోపేతం చేసి, సమాజంలోని విద్యావంతులు, అధికారులు, వృత్తినిపుణులను సంఘటితం చేయాలని పిలుపునిచ్చారు.

# కో ఆప్షన్ ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

- **మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

**పాలకుర్తి వాణి, తొర్రూరు :** మున్సిపాలిటీల్లో కో ఆప్షన్ సభ్యుల ఎన్నికలను వెంటనే నిర్వహించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు ఎర్రబెల్లి దయాకర్‌రావు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఎక్కువ సంఖ్యలో ఉన్నారనే భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం కో ఆప్షన్ ఎన్నికలను నిర్వహించడం లేదని ఆయన ఆరోపించారు.గురువారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు, పార్టీ సీనియర్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయా




కర్‌రావు మాట్లాడుతూ.. మున్సిపల్ కౌన్సిలర్లుగా ఎన్నికై ఏడాది కావస్తున్నప్పటికీ ఇప్పటివరకు కో ఆప్షన్ సభ్యుల ఎన్నికలు ఎందుకు నిర్వహించ లేదని ప్రశ్నించారు. ప్రతి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఎక్కువగా ఉన్నందున కో ఆప్షన్ పదవులు బీఆర్ఎస్‌కు దక్కుతాయనే భయంతోనే ప్రభుత్వం ఎన్నికలను వాయిదా వేస్తోందని విమర్శించారు.తొర్రూరు మున్సిపాలిటీలోనూ బీఆర్ఎస్‌కు చైర్మన్ పీఠం దక్కే అవకాశం ఉందనే కారణంతోనే ఎన్నికల ప్రక్రియను ముందుకు సాగనివ్వడం లేదని ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన కౌన్సిలర్లకు వారి హక్కులు కల్పించాలని, కో ఆప్షన్ ఎన్నికలను వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పసుమర్తి సీతారాములు, మంగళపల్లి శ్రీనివాస్, రామిని శ్రీనివాస్, నల్లమాస ప్రమోద్ కుమార్, హనుమండ్ల ప్రదీప్ రెడ్డి, కుర్ర శ్రీనివాస్, మనిరాజు, బీఆర్ఎస్ కౌన్సిలర్లు భూసాని జయమ్మ, ధరావత్ పద్మ, కిన్నెర కవిత, తూర్పటి రవి, జంపా, మాడుగుల భవానీలత తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ గవర్నర్ కోటాలో డాక్టర్ పవిత్ర వాణి కి అవకాశం కల్పించాలి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** తెలంగాణ జాతిపిత, సామాజిక న్యాయ ఉద్యమ సారథి ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ కుమార్తె డాక్టర్ పవిత్ర వాణిని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేట్ చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి చొరవ చూపాలని పద్మశాలి సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు చిలుకమారి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ అధ్యక్షులు డాక్టర్ మేడారపు సుధాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు డాక్టర్ మేడారపు సుధాకర్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘ సహాయ కార్యదర్శి పెనుగొండ రమేష్, పోపా జిల్లా సహాయ కార్యదర్శి చిదురాల ఎల్లయ్య లు మాట్లాడుతూ ఇటీవల సిరిసిల్లలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పద్మశాలీలకు ఎమ్మెల్సీ అవకాశం కల్పిస్తామని ప్రకటించిన నేపథ్యంలో, కొండ లక్ష్మణ్ బాపూజీ కుటుంబానికి ఈ అవకాశం కల్పించడం ద్వారా బీసీ వర్గాలు, పద్మశాలి సామాజిక వర్గం హర్షం వ్యక్తం చేస్తాయని తెలిపారు.ఈ సమావేశంలో విగ్రహ కమిటీ గౌరవ సలహాదారులు మాజీ ఉప సర్పంచ్ కాటబత్తిని రమేష్, పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి చిదురాల మార్కండేయ, బాపూజీ విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ గౌరవ అధ్యక్షులు పెనుగొండ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి చిలుకమారి సోమేశ్వర్ (బన్నీ), ఉపాధ్యక్షులు ఈగ శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులు చిలకమారి శ్రీధర్,చిలుకమారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.








# శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి తుఫాన్ ఓనర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి తుఫాన్ ఓనర్స్ యూనియన్ నూతన కమిటీని గురువారం పాలకుర్తి మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దుగ్యాల సుమన్ రావు, ప్రధాన కార్యదర్శిగా వంగ అశోక్ గౌడ్, కోశాధికారిగా రాజ్ కుమార్, ఉపాధ్యక్షులుగాఅంబటి సమ్మన్న ముదిరాజ్, వెంకటేష్ గౌడ్, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సలహా కమిటీ, కార్యవర్గ సభ్యులను నియమించారు.



# టీపీటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** టిపిటిఎఫ్ మండల శాఖ ఎన్నికల మండల సర్వసభ్య సమావేశం డి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు ఇమ్మడి అశోక్ హాజరైనారు. తదనంతరం మండల శాఖ నిర్వహించిన కార్యకలాపాలపై సమగ్ర నివేదిక ప్రధాన కార్యదర్శి పి.వెంకట్ నరసయ్య ప్రవేశ పెట్టగా దానిపై చర్చ సభ్యుల సూచనలు, సలహాలు అనంతరం సమావేశం నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్నికల అధికారి ఇమ్మడి అశోక్ అధ్యక్షతన మండల శాఖ ఎన్నికల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు . అధ్యక్షులు డి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి: పి వెంకట నరసయ్య.,ఉపాధ్యక్షులు: ఏ దయాకర్ రెడ్డి , బి బాలాజీ , సిహెచ్ వెంకటయ్య,కార్యదర్శులు : ఎస్ బుచ్చయ్య, ఎండి.షాహి సుల్తానా, ఎండి. యాకూబ్ పాషా,జిల్లా కౌన్సిలర్లు : 1. ఎస్. శేషగిరిరావు, ఏ.శ్రీనివాసులు, ఆడిట్ కమిటీ కన్వీనర్ : పి రమేష్ అకాడమిక్ సెల్ కన్వీనర్: బి అంజయ్య, జీవో కమిటీ కన్వీనర్ : పి రమేష్ ఎన్నికైనారు.




Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341